క్లుప్తంగా

ఇఫ్తార్ విందుకు హాజరైన బూచేపల్లి



ఇఫ్తార్ విందులో వడ్డిస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ, పక్కన డాక్టర్ శివప్రసాద్‌రెడ్డి

దర్శి టౌన్: పట్టణంలోని కురిచేడు రోడ్‌లో వైఎస్సార్ సీపీ ముస్లిం మైనార్టీ నాయకుడు కరిముల్లా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు బుధవారం రాత్రి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ఎం బాషా, మత పెద్దలు, వైస్ ఎంపీపీ సోము దుర్గారెడ్డి, మాజీ ఎంపీపీ ఇత్తడి దేవదానం పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన క్రిస్టియన్ మైనార్టీ నేత

గిద్దలూరు రూరల్: రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ను వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనారిటీ జిల్లా అధ్యక్షుడు జి.రంజీత్‌కుమార్ గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. క్రిస్టియన్ మైనార్టీ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన తర్వాత రంజీత్‌కుమార్ మొదటి సారిగా వెళ్లి మంత్రిని కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. క్రిస్టియన్ మైనార్టీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించేందుకు ప్రయత్నించాలని కోరారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

కొమరోలు: మండలంలోని యర్రగుంట్ల, వట్టివేపమానుపల్లె గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం నిర్వహిస్తున్నట్లు జెడ్పీటీసీ సారె వెంకటనాయుడు తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు నియోజకవర్గ శాసన సభ్యుడు అన్నా వెంకట రాంబాబు శుక్రవారం ఉదయం వట్టివేపమానుపల్లెలో పర్యటిస్తారని, మధ్యాహ్నం 3 గంటలకు యర్రగుంట్లలో పర్యటిస్తారని, మండలంలోని ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

చిల్లర దుకాణం దగ్ధం

దర్శి టౌన్: విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో చిల్లర దుకాణం దగ్ధమైంది. ఈ సంఘటన పట్టణంలోని క్రిస్టియన్‌పాలెంలో గురువారం జరిగింది. గర్నెపూడి లింగయ్య భార్య లీలమ్మకు చెందిన దుకాణంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు వ్యాపించాయి. దుకాణంలో ఉన్న టీవీతో పాటు చిల్లర వస్తువులు కాలిపోయాయి. నష్టం విలువ రూ.40 వేల వరకు ఉంటుంది.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కొమరోలు: మండలంలో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసరావు తెలిపారు. మండలంలో లైన్ మెయింటెనెన్స్ పనుల్లో భాగంగా ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, విద్యుత్ సిబ్బందికి ప్రజలు సమకరించాలని ఏఈ కోరారు.

క్రికెట్ విజేతలకు బహుమతులు

దొనకొండ: మండలంలోని పోలేపల్లిలో ఈస్టర్ పండగ సందర్భంగా ఎంపీటీసీ యద్దనపూడి జాన్‌మార్క్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ గురువారంతో ముగిసింది. ఈ సందర్భంగా విజేతలైన మార్కాపురం, పోలేపల్లి, దూపాడు, పోలేపల్లి జూనియర్స్ టీమ్‌లకు మాజీ కన్వీనర్ కందుల నారపురెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు గొంగటి శ్రీకాంత్‌రెడ్డి, జెడ్పీటీసీ సుధాకర్, వైస్ ఎంపీపీ మిట్టా కోటిరెడ్డి, ఎస్ఐ సైదుబాబుచేతుల మీదుగా బహుమతులు అందజేశారు. సర్పంచ్‌లు యద్దనపూడి జాన్ ప్రకాష్, మిండాల నాగయ్య, ఎంపీటీసీలు గుంటు అజయ్ పాల్గొన్నారు.

ఇంటింటా ఆదరణ

● ఎమ్మెల్యే అన్నా రాంబాబు

బేస్తవారిపేట: జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి ఇంటింటా మంచి ఆదరణ లభిస్తోందని ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. గురువారం స్థానిక రజక వీధిలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. తొలుత వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి గృహసారథులు, వలంటీర్లు, నాయకులతో మాట్లాడారు. 46 నెలలుగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేస్తున్న మేలును ప్రజలకు వివరించాలని, కుటుంబ యజమాని అభిప్రాయం తీసుకోవడం, భవిష్యత్‌లో జగనన్నకు ఆశీస్సులు ఇవ్వాలని కోరాలని తెలిపారు. అన్ని గ్రామాల్లో పటిష్టంగా ఈ కార్యక్రమం ప్రారంభించాలని నాయకులకు సూచించారు. సచివాలయ పరిధిలోని వలంటీర్లు, గృహసారథులు రెండు బ్యాచ్‌లుగా ఏర్పడి కార్యక్రమాన్ని సమర్థంగా పూర్తి చేయాలని వివరించారు. గృహసారథులు, వలంటీర్లు, సచివాలయ కన్వీనర్‌లతో ఇంటింటినీ సందర్శించి గత ప్రభుత్వ పనితీరు, వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పనితీరుకు మధ్య వ్యత్యాసాన్ని వివరించారు. సంక్షేమ పథకాల గురించి లబ్ధిదారుల మాటల్లోనే అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాలనపై అభిప్రాయాలు సేకరించారు. లబ్ధిదారుల అనుమతితో వారి ఇళ్లకు, సెల్‌ఫోన్‌లకు స్టిక్కర్లు అంటించారు. వారి సెల్‌ఫోన్ల నుంచి మిస్డ్ కాల్ ఇప్పించారు. జెడ్పీటీసీ బీవీ రాజయ్య, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బొల్లా బాలిరెడ్డి, పట్టణ కన్వీనర్ కొండా రఘునాథరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు డి.ఖాజామీయా, ఎంపీటీసీ సభ్యులు కుంపటి సురేష్, దగ్గుబాటి రంగయ్య, మాజీ ఎంపీపీ పి.వెంకటరాజు, మాజీ జెడ్పీటీసీ తాతపూడి ఐజయ్య, సర్పంచ్ బుద్దుల ఆశ్రీత జ్యోతి, ఉప సర్పంచ్ మట్టా రమేష్, వాసవీ కన్యకపరమేశ్వరి ఆలయ ధర్మకర్త బొంతల లక్ష్మణ్‌స్వామి, నాయకులు పి.ఈశ్వరరెడ్డి, భీమయ్య యాదవ్, చిరంజీవిరెడ్డి, గాజుల బాషా, జక్కా కుమార్, కొప్పుల కొండారెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు

సీఎం పర్యటన విజయవంతం..
వైఎస్సార్ సీపీ శ్రేణుల్లో నవోత్సాహం

మార్కాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మార్కాపురంలో నిర్వహించిన ఈబీసీ నేస్తం సభ విజయవంతం కావడంతో నియోజకవర్గంలోని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది. ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో మార్కాపురం టౌన్, రూరల్, తర్లుపాడు, కొనకనమిట్ల, పొదిలి మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు వేల సంఖ్యలో సభకు హాజరై సీఎం వైఎస్ జగన్ ప్రసంగాన్ని చివరి వరకు విన్నారు. సీఎం గడిచిన నాలుగేళ్లలో అమలు చేసిన పథకాలను చెప్పడంతో పాటు వాస్తవాలు మాత్రమే మాట్లాడటంతో కార్యకర్తల్లో ఆలోచన మొదలైంది. గత టీడీపీ ప్రభుత్వంలో ప్రజలు పడిన కష్టాలు.. ప్రస్తుత ప్రభుత్వంలో సచివాలయాలు, వలంటీర్ల ద్వారా ఇంటి వద్దకే అందుతున్న సేవలను సీఎం జగన్ చక్కగా వివరించారని ప్రజలు చర్చించుకోవడం విశేషం. సీఎం సభ ప్రకటన వెలువడిన నాలుగు రోజుల వ్యవధిలోనే ఏర్పాట్లు చేసి, విజయవంతం కావడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. పార్టీ నాయకులు చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, షేక్ ఇస్మాయిల్, ఏఎంసీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, కొండేపల్లి మాజీ సర్పంచ్ కొలగట్ల శివారెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు గాయం నాగేంద్రరెడ్డి, పత్తి రవిచంద్ర, బొగ్గరపు శేషయ్య, ఎల్లకర రంగయ్య, సిరాజ్, కొత్త కృష్ణ, గుంటక వెంకటరెడ్డి, పోరెడ్డి చెంచిరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు రంగారెడ్డి, బట్టగిరి తిరుపతిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పొందుగుల శ్రీనివాసరెడ్డి, బొడపాడు రమణరెడ్డి, తాడిపత్రి చెన్నారెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ డీపీ కృష్ణారెడ్డి, సోషల్ మీడియా ప్రతినిధులు ఎల్లారెడ్డి, వాసుదేవరెడ్డి, శేఖర్, గోపాలరెడ్డి, కొనకనమిట్ల వైస్ ప్రెసిడెంట్లు మెట్టు వెంకటరెడ్డి, జన్నిఫా, ఉడుముల రామనారాయణరెడ్డి, రాచమళ్ల వెంకటరామిరెడ్డి, సూరవరం పెద్ద వెంకటరెడ్డి, సీహెచ్ కోటేశ్వరరావు, ఉడుముల గురువారెడ్డి, కామసాని శేషిరెడ్డి, తర్లుపాడుకు చెందిన భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, మురారి వెంకటేశ్వర్లు, దూదేకుల మస్తాన్, జేసీఎస్ కన్వీనర్ రామాంజనేయరెడ్డి, దేవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, వేములకోటకు చెందిన జంకె వెంకటనారాయణరెడ్డి, చాగంటి వెంకట నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం వైఎస్ జగన్ మహిళా పక్షపాతి



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న వైఎస్సార్ క్రాంతి పథం సభ్యులు

మార్కాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళాభ్యున్నతికి ఎంతో కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. ఈబీసీ నేస్తం రెండో విడత నగదు మంజూరు సందర్భంగా మార్కాపురంలో ఏర్పాటు చేసిన సీఎం సభను విజయవంతం చేసిన మహిళలకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. గురువారం ఎమ్మెల్యే కేపీని ఆయన క్యాంప్ కార్యాలయంలో డీఆర్‌డీఏ వైఎస్సార్ క్రాంతి పథం సిబ్బంది, పొదుపు సంఘాల సభ్యులు కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జగన్ మహిళా పక్షపాతి అని, మహిళల కోసం ఆసరా, ఈబీసీ నేస్తం, కాపు నేస్తం తదితర పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ఏపీఎం రమేష్‌బాబు, సీసీ మనోకుమారి, సిబ్బంది ఉన్నారు.



కుటుంబ సభ్యులతో కలిసి నగరోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే అన్నా..

నేడు మెగా రక్తదాన శిబిరం

మార్కాపురం టౌన్: మార్కాపురం పట్టణంలో ఈ నెల 14న అరుణాచల ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్ క్లబ్‌లో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వైద్యశాల చైర్మన్ డాక్టర్ పగడాల లక్ష్మీరెడ్డి తెలిపారు. శిబిరంలో రక్తం ఇచ్చే దాతలకు ఒక ఏడాది పాటు తమ ప్రజా వైద్యశాలలో ఉచిత ఓపీ సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలని కోరారు.

ఇళ్లు వేగంగా నిర్మించాలి

తాళ్లూరు: ప్రభుత్వం పేద వర్గాలకు మంజూరు చేసిన జగనన్న లేఔట్‌ల్లో గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి కోరారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం జగనన్న గృహ నిర్మాణాల పురోగతిపై హౌసింగ్ అధికారులతో వారు సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం లేఔట్‌లో 93, వ్యక్తిగతంగా 108 గృహాలు మంజూరయ్యాయని పేర్కొన్నారు. గృహాలు మంజూరైన లబ్ధిదారులను త్వరగా ఇళ్లు నిర్మించుకునే విధంగా ప్రోత్సహించాలని కోరారు. వైస్ ఎంపీపీ ఐ. వెంకటేశ్వరరెడ్డి, ఎంపీడీఓ వజ్జా శ్రీనివాసరావు, సర్పంచి వలి, హౌసింగ్ ఏఈ మనోహర్, ఇంజినీరింగ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి పెద్దపీట

● ఎమ్మెల్యే అన్నా రాంబాబు

కొమరోలు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో పేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు అన్నారు. మండలంలోని అల్లినగరంలో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎమ్మెల్యే రాంబాబు ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఆరా తీస్తూ వాటి గురించి వివరిస్తూ రాబోవు ఎన్నికల్లో వైఎస్ఆర్ సీపీకి మద్దతుగా నిలువాలని కోరారు. మూడేళ్ల పాలనలో అందించిన సంక్షేమాన్ని వివరిస్తూ ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ సారె వెంకటనాయుడు, సర్పంచ్ బంగారు రత్నాలు, ఎంపీటీసీ వెంకట రమణ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మోహన్‌రెడ్డి, నాయకులు బంగారు విశ్వరూపం, గోల్కొండ సుభానీ, నాయబ్‌రసూల్ పాల్గొన్నారు.



వృద్ధురాలి సమస్య తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

సీఎం జగన్‌కు పొదిలి వైఎస్సార్ సీపీ నేతల కృతజ్ఞతలు

● పొదిలికి సాగర్ పైప్‌లైన్ ఏర్పాటుకు రూ.50.13 కోట్లు, డ్రెయినేజీకి రూ.11 కోట్ల మంజూరుపై హర్షం

పొదిలి రూరల్: పొదిలి పట్టణ అభివృద్ధికి నిధులు మంజూరు చేయడంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మండలం వైఎస్సార్ సీపీ నేతలు కృతజ్ఞతలు తెలిపారు. పొదిలి పెద్ద చెరువును సమ్మర్‌స్టోరేజీ ట్యాంక్‌గా మార్చడంతో పాటు దర్శి ఎన్ఎస్‌పీ కెనాల్ నుంచి పొదిలి వరకు అండర్ గ్రౌండ్ పైపులైన్ వేసేందుకు రూ.50.13 కోట్లు మంజూరు చేయడమే కాకుండా పనులకు శంకుస్థాపన చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. అంతేకాకుండా పొదిలి మెయిన్ రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణానికి రూ.11 కోట్లు మంజూరు చేస్తున్నట్లు మార్కాపురంలో ఈబీసీ నేస్తం సభలో సీఎం ప్రకటించడంతో పార్టీ నేతలతో పాటు ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. సీఎంకు కృతజ్ఞతలు తెలిపినవారిలో పార్టీ రాష్ట్ర కార్యదర్శులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కేవీ రమణారెడ్డి, మండల, పట్టణ కన్వీనర్లు దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, ఎస్‌కే నూర్జహాన్‌బేగం, జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, కల్లం సుబ్బారెడ్డి, జిల్లా సేవదళ్ అధ్యక్షుడు గుజ్జుల సంజీవరెడ్డి, మాజీ కన్వీనర్ జి.శ్రీనివాసులు, ఏఎంసీ మాజీ చైర్మన్ గుజ్జుల రమణారెడ్డి, వై.వెంకటేశ్వరరావు, సచివాలయాల కన్వీనర్ పేరం సుభాష్‌చంద్రబోస్‌రెడ్డి, గూడూరి వినోద్, పేరం కోదండరామిరెడ్డి, అంబవరపు నారాయణరెడ్డి, మండలపు శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.

బీపీ మండల్‌కు ఘన నివాళి



మండల్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీసీ సంఘాల నాయకులు



మండల్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

మార్కాపురం: బీసీ రిజర్వేషన్ ప్రదాత, బిహార్ మాజీ సీఎం బీపీ మండల్ యాదవ్ 41వ వర్ధంతిని పట్టణంలోని బీసీ భవన్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. బీసీలకు రిజర్వేషన్‌పై ఏర్పాటు చేసిన మండల్ కమిషన్ చైర్మన్ హోదాలో దేశంలోని అన్ని రాష్ట్రాల్లో పర్యటించి 50 శాతం రిజర్వేషన్లను బీసీలకు అమలు చేయాలని నివేదిక ఇచ్చారని, 1990లో అప్పటి ప్రధాని వీపీ సింగ్ 27 శాతం కేటాయించారని బీసీ నేతలు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు రంగస్వామి గౌడ్, బుర్రి చిన్నవెంకటేశ్వర్లు, రమణ, నాగార్జున, శంకర్, చెన్న కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: ఓబీసీ రిజర్వేషన్ సృష్టికర్త, బీహార్ మాజీ ముఖ్యమంత్రి బీపీ మండల్ 41వ వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. బీసీ సంఘాల నాయకులు మండల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీసీ సంక్షేమ సంఘ నియోజకవర్గ అధ్యక్షుడు యాపర్తి వీరయ్య, ప్రధాన కార్యదర్శి బట్టపోతుల వెంకటేశ్వర్లు, వివిధ బీసీ సంఘాల నాయకులు పి.ఆదినారాయణ, టి.బాలగురవయ్య, వై.వెంకటనరసయ్య, బంగ్లా సుబ్బయ్య, ఎం.వెంకటేశ్వర్లు, ఎం.బాలయ్య, ఎస్.నాగేశ్వరరావు, ఎస్.నరసింహులు, ఎ.గోపాలకృష్ణ, జి.రాజు, పి.వెంకటేశ్వర్లు, వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.

పుల్లలచెరువు ఎస్ఐగా శ్రీహరి

పుల్లలచెరువు: పుల్లలచెరువు ఎస్ఐగా వై.శ్రీహరి బుధవారం రాత్రి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న సుధాకర్‌ను తాడివారిపల్లి బదిలీ చేశారు. పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐని కలిసి అభినందనలు తెలిపారు. ఎస్ఐ శ్రీహరి మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టిసారిస్తానని తెలిపారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

కంభం: రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ వాహనాలు నడపాలని స్థానిక ఎస్ఐ నాగమల్లేశ్వరరావు సూచించారు. గురువారం సాయంత్రం స్థానిక హైవేపై వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, మైనర్లు వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు కారణమైతే వాహన యజమానులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇటీవల అమరావతి–అనంతపురం హైవేపై ప్రమాదాలు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో వాహనదారులు కచ్చితంగా నిబంధనలు పాటించాలని సూచించారు.

భూసార పరీక్షలతో రైతులకు మేలు

మార్కాపురం: ప్రతి రైతు భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సీహెచ్ రమాదేవి పేర్కొన్నారు. గురువారం నాయుడుపల్లి గ్రామంలో రైతులతో కలిసి మట్టి నమూనా పరీక్షలు చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భూసార పరీక్షల ఫలితాలను బట్టి ఎరువుల మోతాదును నిర్ణయించుకోవచ్చన్నారు. తద్వారా మంచి దిగుబడి సాధించవచ్చని చెప్పారు. కొత్తగా పాస్ బుక్ పొందిన వారు రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం ఏఓ శైలజ, ఏఓ దేవిరెడ్డి శ్రీనివాసులు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పొందుగుల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్: మట్టి నమూనా సేకరణ కార్యక్రమాలకు రైతులు సహకరించి వాటిని సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఏఓ విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. మండలంలోని తిమ్మాపురం రైతు భరోసా కేంద్రంలో గురువారం మండల స్థాయి అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రైతు భరోసా కేంద్రాల్లోని గ్రామ వ్యవసాయ సంచాలకుల ద్వారా రైతులు వ్యవసాయంలోని సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. విస్తరణాధికారి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

పెద్దారవీడు: భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించుకునేలా రైతులకు అవగాహన కల్పించాలని మార్కాపురం ఏడీఏ రమాదేవి తెలిపారు. స్థానిక వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయాధికారి కె.బుజ్జిబాయి అధ్యక్షతన గ్రామ వ్యవసాయ సహాయకులకు భూసార పరీక్ష, మట్టి నమూనాపై శిక్షణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఏడీఏ మాట్లాడుతూ భూసార పరీక్షల ఆవశ్యకత, మట్టి నమూనా తీసే పద్ధతి, భూసార పరీక్షల ఫలితాలపై అవగాహనతో ఉండాలన్నారు. జిల్లా వనరుల కేంద్రం ఏఓ శైలజ, వీఏఏలు పాల్గొన్నారు.

భూసార పరీక్షలు చేయించుకోవాలి

దొనకొండ: గ్రామాల్లోని రైతులు భూసార పరీక్షలు చేయించుకుని అధిక దిగుబడులు పొందాలని మార్కాపురం ఏడీఏ నిర్మలాదేవి సూచించారు. గురువారం మండలంలోని బాదాపురంలో ఆర్‌బీకే సిబ్బందికి మట్టి నమూనా కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంట భూముల్లో నత్రజని, భాస్వరం, పొటాష్, సూక్ష్మ పోషకాలు, జింక్, బోరాన్, మెగ్నీషియం తదితర లభ్యత ఎంతవరకు ఉన్నాయో మట్టి పరీక్షలు చేయించుకుంటే తెలుస్తుందన్నారు. ప్రతి ఒక్క రైతు ఆర్‌బీకే సిబ్బందిని సంప్రదించి మట్టి నమూనా చేయించుకుని అధిక దిగుబడులు పొందాలని తెలిపారు. వ్యవసాయాధికారి ఎస్.లక్ష్మీనారాయణ, ఆర్‌బీకే సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్నే మా నమ్మకం..మా భవిష్యత్!



దొనకొండ: కొచ్చెర్లకోటలో..



పుల్లలచెరువులో..



కంభం: కందులాపురంలో..

దొనకొండ: జగనన్నే మా నమ్మకం..మా భవిష్యత్ కార్యక్రమంలో భాగంగా గురువారం మండల సచివాలయాల కన్వీనర్ గుంటు పోలయ్య ఆధ్వర్యంలో గ్రామాల్లోని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పలు గ్రామాల్లో తిరిగి ప్రజలకు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. కొచ్చెర్లకోటలో వైస్ ఎంపీపీ మిట్టా కోటిరెడ్డి, చిలకలపల్లిలో నాగిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, పోలేపల్లిలో ఎంపీటీసీ యద్దనపూడి జాన్‌మార్క్, రామాపురంలో జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు గొంగటి శ్రీకాంత్‌రెడ్డి, దొనకొండలో సచివాలయ కన్వీనర్ ముజాయిద్, రహమత్‌బేగ్ ఇంటింటికీ తిరిగి జగనన్నే మా భవిష్యత్ స్టిక్కర్లు అంటించి ప్రజలతో మాట్లాడారు.

కొనకనమిట్ల: మండలంలోని మంగాపురం, పాతపాడు, తువ్వపాడు, గనివానిపాడు గ్రామాల్లో గురువారం మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. కార్యక్రమాల్లో మండల పార్టీ కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ సూరవరపు పెద వెంకటరెడ్డి, సర్పంచ్‌లు దొంతిరెడ్డి జయమ్మ చినరామిరెడ్డి, ప్రకాష్, పాలూరి లక్ష్మీసాంబ వెంకటేశ్వర్లు గ్రామ కన్వీనర్లు దొంతిరెడ్డి వెంకటరెడ్డి, పెదరామిరెడ్డి పాల్గొన్నారు.

కంభం: అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని జేసీఎస్ మండల కన్వీనర్ డిష్ మున్నా అన్నారు. జగనన్నే మా నమ్మకం కార్యక్రమంలో భాగంగా కంభం, కందులాపురం సచివాలయం పరిధిలో పర్యటించారు. రాష్ట్రంలో అర్హత ఆధారంగా ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తోందన్నారు. ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాల కరపత్రాలు అందించి స్టిక్కర్లు అంటించారు. ఎంపీటీసీ ఆనంద్, మహ్మద్ ఇబ్రహీం పాల్గొన్నారు.

పుల్లలచెరువు: మండలంలోని పలు గ్రామాల్లో ఉత్సాహంగా జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ నాయకులు నిర్వహిస్తున్నారు. పుల్లలచెరువులో గురువారం జరిగిన కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలుతో పేద ప్రజల జీవితాల్లో సీఎం జగన్ వెలుగులు నింపుతున్నారన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజాభిప్రాయాలు సేకరించి మిస్డ్ కాల్ ఇప్పించడంతో పాటు మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లు అతికించారు. రైతు సంఘ నాయకులు జానకి రఘు, నాయకులు కాశయ్య, ఎంఎల్‌ఓ వాసు, వెంకటేశ్వర్లు, సచివాలయ కన్వీనర్లు దానియేలు, లక్ష్మానాయక్, సుందరరావు, ప్రసాద్, అంజనేయులు, మూర్తెయ్య పాల్గొన్నారు.



మంగాపురంలో సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

ఎంజీ బీఈడీ కళాశాల కరస్పాండెంట్ మృతి



అలీఖాన్ (ఫైల్)

కంభం: స్థానిక ఎంజీ బీఈడీ కళాశాల కరస్పాండెంట్ మహ్మద్ సర్దార్ అలీఖాన్ (62) గురువారం మృతి చెందారు. ఇటీవల అనారోగ్యానికి గురైన ఆయన గురువారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బీఈడీ, డీఈడీ కళాశాలల నిర్వహణతో పాటు ఎంజీ వెజిటబుల్స్ వ్యాపారం చేస్తూ అందరికీ సుపరిచితుడిగా ఉన్నారు. జామియా మసీదులో ప్రార్థనలు నిర్వహించిన అనంతరం అంత్యక్రియలు చేశారు. గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు, మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ రమణారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ యేలం వెంకటేశ్వర్లు, పలువురు ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, ప్రైవేటు కళాశాలల కరస్పాండెంట్లు వచ్చి ఆయన భౌతిక కాయానికి నివాళులర్పించారు.